క్లుప్తంగా

నిరుపేదలకు అండగా యువత



రామారెడ్డి (ఎల్లారెడ్డి): వాళ్లందరూ 25 ఏళ్ల యువకులు. సమాజంలోని నిరుపేదలకు సాయం చేయాలనే ధృక్పథంతో స్వామి వివేకానంద ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి నెల నెల సొంతగా డబ్బులు పోగుచేసి రామారెడ్డి గ్రామంలో నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. గ్రామంలోని 12 మంది యువకులు స్వామి వివేకానంద ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ట్రస్టు పేరు మీద శుక్రవారం రామారెడ్డి గ్రామంలోని నిరుపేదలను గుర్తించి నెలకు సరిపడా సన్న బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ప్రతి నెలా 20 నుంచి 30 మందికి పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిరుపేదలకు సాయం చేయడమే లక్ష్యంగా స్వామి వివేకానంద ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి తమకు తోచిన సహాయం చేస్తున్నామని ట్రస్టు సభ్యులు చెబుతున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



లింగంపేట(ఎల్లారెడ్డి): పోల్కంపేట గ్రామానికి చెందిన తలారి పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులకు శ్రీదత్త ఆశ్రమం తరపున ఆర్థిక సాయం శుక్రవారం అందజేశారు. బాధిత కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో రూ. 5 వేల నగదును కామారెడ్డికి చెందిన ప్రముఖ వైద్యుడు వెంకట్, శ్రీదత్త ఆశ్రమం తరపున పంపారు. ఎస్‌ఎంసీ చైర్మన్ ఆగమయ్య బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఉప సర్పంచ్ చారి, నరేష్, యాదగిరి రాములు, నాగరాజు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని కామారెడ్డి -ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో శుక్రవారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేనివారికి, సీటు బెల్టులు, హెల్మెట్లు ధరించని వారికి జరిమానాలు విధించారు. ఎస్సై ఆంజనేయులు, ఏఎస్సై సంజీవులు, కానిస్టేబులు, హోంగార్డులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు



రామారెడ్డి: బడిబయట పిల్లల సర్వేలో భాగంగా సీఆర్పీ మహమూద్ ఆధ్వర్యంలో శుక్రవారం గిద్ద గ్రామంలో ఆంధ్ర నుంచి వలస వచ్చిన ఇద్దరు బడీడు పిల్లలను గుర్తించారు. పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్నయ్య, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): సాతెల్లి గ్రామంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని గేదెల్లో గర్భకోశ వ్యాధులకు, నట్టల నివారణకు వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో ఏడీ సుభాష్, వైద్యులు అర్చన, సిబ్బంది ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు హరికిషన్‌రావు 72 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, వైద్యులు సమద్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా పాలన సభలలో..

నిజాంసాగర్(జుక్కల్): ఆరు గ్యారంటీ పథకాల అమలు కోసం ఏర్పాటు చేస్తున్న ప్రజా పాలన సభల వద్ద వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అనారోగ్యంగా ఉన్నవారికి వైద్య సిబ్బంది మందులను అందించారు. ఆరోగ్య కేంద్రం వైద్యుడు రోహిత్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో భద్రత కరువు

- దొంగల భయంతో ఆందోళన చెందుతున్న మహిళా ప్రయాణికులు
- బస్టాండ్‌లో రక్షణ కల్పించాలని వినతి



బస్సు కోసం వేచి చూస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిలో బస్సు ఎక్కుతున్న మహిళలు

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో బస్సులు, బస్టాండ్‌లు మహిళలతో కిక్కిరిసి పోతున్నాయి. దీంతో బస్సు ఎక్కుతున్న సమయంలో రక్షణ లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని మహిళా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భద్రత లేని కారణంగా చోరీలు జరిగే అవకాశముందని, దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోలీసు భద్రత కల్పించాలి



బస్టాండ్‌లలో మహిళలకు పోలీసు భద్రత కల్పించాలి. మహిళా ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో, రద్దీగా ఉన్న సమయంలో చోరీలు జరిగే అవకాశముంది. విలువైన నగలు, డబ్బులు దొంగలు చోరీ చేసే అవకాశాలు ఎక్కువ.

– అన్వరి, మత్తమాల

ముందు జాగ్రత్తలు అవసరం



బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో చోరీలు జరగకుండా ఉండేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలి. చోరీలు జరిగిన తర్వాత ఇబ్బంది పడే కంటే ముందస్తు చర్యలు తీసుకుంటే మంచిది.

– భారతి, మత్తమాల

సమాచారం

విద్యుత్ సరఫరాలో అంతరాయం

బిచ్కుంద(జుక్కల్): మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో శనివారం మరమ్మతులు జరుగుతున్నాయి. విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏఈ పవన్ కుమార్ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకారం అందించాలని కోరారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆ పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీబాయి తెలిపారు. జనవరి 6లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు: గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు భిక్కనూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి శుక్రవారం తెలిపారు. మీ–సేవా కేంద్రాల్లో రూ.100 రుసుం చెల్లించి ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు అత్యుత్తమ విద్య, డ్రెస్‌లు, షూసులు, ట్రంక్‌పెట్టెతో పాటు చికెన్, మటన్, గుడ్లు, స్టేషనరీ అందిస్తామన్నారు.

ఆటో యూనియన్ జేఏసీ ఇన్‌చార్జీల ఎంపిక

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో కామారెడ్డి జిల్లా స్థాయి జేఏసీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఆటో యూనియన్ జేఏసీ ఇన్‌చార్జిలను ఎంపిక చేసినట్లు జిల్లా జేఏసీ అధ్యక్షుడు బోధస్ నర్సింలు తెలిపారు. ఇన్‌చార్జిలుగా తాడ్వాయి మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, గాంధారి అధ్యక్షుడు కృష్ణ, లింగంపేట అధ్యక్షుడు సతీష్, రామారెడ్డి అధ్యక్షుడు స్వామి, ఎల్లారెడ్డి అధ్యక్షుడు వెంకట్, నాగిరెడ్డిపేట్ అధ్యక్షుడు గణేష్, రామారెడ్డి మండల అధ్యక్షుడు సుభాష్‌లను నియమించినట్లుగా జిల్లా గౌరవ అధ్యక్షుడు రాజారెడ్డి, జేఏసీ అధ్యక్షుడు నర్సింలు తెలిపారు. జిల్లా జేఏసీ డైరెక్టర్ కృష్ణంరాజు, కార్యదర్శి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నెమ్లి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

నస్రుల్లాబాద్(బాన్సువాడ): నెమ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలు వారి మేధో సంపత్తికి అద్దం పట్టాయి. జీర్ణవ్యవస్థ, గుండె పనితీరు, శరీరంలో ఎముకలు, సోలార్ ఎనర్జీ, భూమి నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని పాఠశాల ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. అగస్త్య ఫౌండేషన్ ఇన్‌చార్జి శంకర్, పాఠశాల బృందం సంధ్య, శ్రీలేఖ, పావని తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నిజాంసాగర్(జుక్కల్): ఆరు గ్యారంటీ పథకాల అమలుకు పూనుకోవడంతో శుక్రవారం జుక్కల్ మండలం పెద్ద ఏడ్గి గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన రెండు వాగ్దానాలను నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. నాయకులు వినోద్, దేవిదాస్, లక్ష్మణ్, ఖండేరావ్, ఇమ్రాన్, అరుణ్, సాయికర్ణ, జాదవ్, తదితరులున్నారు.

దివ్యాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలి



కామారెడ్డి టౌన్: దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం, అధికారులు కృషి చేయాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఆర్థిక పరిస్థితులు బాగోలేక, ఉపాధిలేని దివ్యాంగులకు అన్ని పథకాలను ఉచితంగా అమలు చేయాలని కోరారు. నాయకులు పంగ ఈశ్వర్, గాడి నర్సింలు, స్వామి పాల్గొన్నారు.

సాటి మనుషులపై ప్రేమ ఉండాలి

- మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, ఆర్డీవో, తహసీల్దార్ తదితరులు

కామారెడ్డి రూరల్: సాటి మనుషులపై ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమా గుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు ప్రబోధించారని, దీనిని ప్రతి ఒక్కరు అనుసరించాలని కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ అన్నారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా శుక్రవారం శాబ్దిపూర్ తండా శివారులోని మహోన్నత చర్చిలో కామారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి అధికారికంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి పేదవాడు పండుగలను సంతోషంగా జరుపుకోవాలనేదే ప్రభుత్వ ఆశయమని, అందుకనుగుణంగా నిరుపేద క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా చర్చిల ద్వారా ఈ నెల 24న గిఫ్ట్ ప్యాక్‌లు అందించామని, నేడు వారికి విందు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ వినోద, జీవదాన్ పాస్టర్ థామస్, జోసెఫ్, తహసీల్దార్ లత పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతల శోభాయాత్ర



మేజర్‌వాడిలో అక్షింతలకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



మేనూర్‌లో శోభాయాత్ర..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): శ్రీరాముడి అక్షింతలకు నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్, మేజర్‌వాడి, అక్కంపల్లి, జప్తిజాన్కంపల్లి గ్రామాలలో శుక్రవారం ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో, భజన పాటలు పాడుతూ అక్షింతలను గ్రామంలోకి తీసుకెళ్లారు. అక్షింతలకు గ్రామంలోని ఇంటింటికి పంపిణీ చేయనున్నట్లు అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

మద్నూర్(జుక్కల్): మేనూర్, కోడిచిర గ్రామాలకు శుక్రవారం అయోధ్య రాములోరి అక్షింతలు చేరాయి. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా శోభాయాత్రగా వెళ్లి స్థానిక హనుమాన్ ఆలయాల్లో భద్రపరిచారు.జైశ్రీరాం అంటు నినాదించారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రానికి వచ్చిన అయోధ్య అక్షింతలకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బొమ్మన్‌దేవ్‌పల్లి క్రాస్ రోడ్డు నుంచి నస్రుల్లాబాద్ రామాలయం వరకు గ్రామస్తులు అక్షింతలను బిందెలలో తలపై మోస్తూ తీసుకువచ్చారు.



నస్రుల్లాబాద్‌లో పాదయాత్రగా..

నేడు అక్షింతల మహా శోభాయాత్ర

బీబీపేట: అక్షింతల మహా శోభయాత్ర నేడు మండల కేంద్రంలో జరుగుతుందని అయోధ్య రామమంది తీర్థ క్షేత్ర ట్రస్ట్ బీబీపేట శాఖ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలియజేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి శోభయాత్ర ప్రారంభం అవుతుందని వెల్లడించారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించాలి

పిట్లం(జుక్కల్): ప్రభుత్వ పాఠశాలల్లో వెనుక బడిన విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించాలని మండల విద్యాధికారి దేవిసింగ్ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండే విధంగా చూడాలని అన్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో దేవి సింగ్



గర్గుల్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డి



కాటేపల్లిలో..



హన్మాజీపేట్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో భుజంగరావు

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

సాక్షి నెట్‌వర్క్: ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి రెండో రోజు కూడా భారీగా దరఖాస్తులు వచ్చాయి. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చాలా చోట్ల దరఖాస్తు ఫారాల కొరత ఏర్పడింది. అలాగే రేషన్ కార్డులు లేని వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలంటూ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసిన వెంటనే ఈ ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సమాధానమిస్తున్నారు.



మొగాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్



అంబారిపేటలో దరఖాస్తులు తీసుకుంటున్న ప్రజాప్రతినిధులు



భవానీపేటలో..



వాజిద్‌నగర్‌లో.. జెడ్పీ సీఈవో సాయాగౌడ్



బీర్కూర్ మండలం కిష్టాపూర్‌లో.. డీపీవో శ్రీనివాస్‌రావు



తాడ్వాయిలో దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు



రుద్రారంలో దరఖాస్తు పత్రాలను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ సత్తయ్య, అధికారులు



పెద్దమల్లారెడ్డిలో..

వ్యాయామంతోనే సత్ఫలితాలు



పెద్దకొడప్‌గల్(జుక్కల్): ప్రతి రోజు దివ్యాంగ పిల్లలకు ఇంటి దగ్గర వ్యాయామం చేయించడం వల్ల సత్ఫలితాలు వస్తాయని ఫిజియోథెరపిస్ట్ విశాలాక్షి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానోపధ్యాయులు విఠల్, ఎస్ రాందాస్, రాథోడ్ బలరాం, కంప్యూటర్ ఆపరేటర్ పవిత్ర పాల్గొన్నారు.

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో శుక్రవారం దివ్యాంగ విద్యార్థుల కోసం ఎంఈవో దేవిసింగ్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపి క్యాంప్ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్, సీఆర్‌పీ హైమద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

లింగంపేటలో..



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని నెహ్రూ నగర్ భవిత సెంటర్‌లో శుక్రవారం ప్రత్యేకావసరాల పిల్లలకు వైద్యుడు సాయికిరణ్‌గౌడ్ ఫిజియోథెరఫీ చేశారు. కార్యక్రమంలో మండల్ నోడల్ అధికారి షౌకత్‌అలీ, ఐఈఆర్‌టీలు శ్యామల, అశ్విని, సీఆర్పీ గంగాధర్ పాల్గొన్నారు.